Regd. No. H/NL 18

విడి ప్రతి 40 పైసలు

శుక్రవారం 11-10-74

**కౌసా +**

చెంబామందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. కఫ్ఫి త్రీగా తెగి పోయి హాయిగా నుండును. ఐసినోఫీలియా కు బాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి. లి. రు 4-75

ఎ. యస్. ఫార్మా

రాయాజీవీధి - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 41

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

11-10-74 శుక్రవారం నుండి

మ్యాట్నీతో ప్రారంభం

**Nayadin Nairaat**

నయాదిన్ నయీరాత్

సంజీవ్‌కుమార్, జయబాదురి నటించిన హిందీ కలర్ చిత్రం.

# కొందరికి సంబరం- కొందరికి సంకటం!



ప్రధాని ఇందిరాగాంధీ తన మంత్రివర్గంలో చేసిన మార్పులు, సర్దుబాట్లలో సంభ్రమాశ్చర్యాలను కొలిపేది-శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి హోంశాఖ కేటాయింపబడడం. జగజీవన్‌రాంకు రక్షణ బదులు వ్యవసాయం, చవాణ్‌కు ఆర్థికం బదులు విదేశీవ్యవహారాలు, స్వర్ణసింగుకు విదేశీ వ్యవహారాలబదులు రక్షణ శాఖలు ఇవ్వబడతాయని వూహించబడింది, పత్రికలలో ప్రకటించబడింది. కాని బ్రహ్మానందరెడ్డికి హోంశాఖ కేటాయింపబడడం అనూహిత పరిణామమే. బ్రహ్మానందరెడ్డిగారికి ముఖ్యులనుకునే 'హిందూ' విలేఖరి శ్రీ జి. కె. రెడ్డికూడా ఈ కేటాయింపును పసిగట్టలేకపోయారంటే ఎంతరహస్యంగా వుంచబడిందో తెలుస్తుంది!

కేంద్రంలో హోం పోర్టుఫోలియో ప్రాధాన్యం అంత ఇంత అని చెప్పలేము. ప్రధాని తర్వాత, ముఖ్యమైనది ఇదేనని చెప్పవచ్చుకూడా! గోవిందవల్లభపంత్, లాల్‌బహదూర్‌శాస్త్రి,

-కొరవ 7 వ పేజీలో

★

సెప్టంబరు 22 వతేది— మంత్రిత్వపు సంతోష వార్త వచ్చిన ఉత్తర క్షణంలో స్వగృహంలో శ్రీ ఆనం వెంకటరెడ్డి



# మంత్రికి స్వాగతమా? కుంభమేళా ఉత్సవమా?

మంత్రిపదవిలో ఎంత మజావుందో, ఎంత మహత్తుందో, ఎంత మెరమెరవుందో కళ్ళారాచూచి తరించాలని ఆశపడేవారికి శుక్రవారం (11 వతేది) ఉదయం నెల్లూరు రైల్వేస్టేషను ఒక ప్రత్యక్షదృశ్యం. పదినెలల తపఃఫలంగా రాష్ట్రమంత్రివర్గంలో చిన్నస్థానం చేజిక్కించుకున్న పొదుగాలి మంత్రి ఆనం వెంకటరెడ్డి ఈ ఉదయం హైదరాబాదు ఎక్స్‌ప్రెస్సులో నెల్లూరు వచ్చి దిగారు. మంత్రిత్వహోదాలో, అధికారదర్పాలో వెంకటరెడ్డి నెల్లూరికి రావడం ఇదే మొదటిసారి. లోగడ మూణ్ణాళ్ళ మంత్రిత్వమప్పుడు ఆయన నెల్లూరికి రానేలేదు. ఆ ముచ్చట హైదరాబాదులోనే తీరిపోయింది.

మంత్రిగా వెంకటరెడ్డిగారి రాకకోసం ఆనం అభిమాన అనుయాయ అనుచరాదిబృందం ఎదురుచూస్తూ అవురావురంటూ, అహమహమికంటూ కాచుకొని వుండిందా అనిపించింది రైల్వేస్టేషన్ను చూస్తే! ప్లాట్‌ఫారం కిటకిటలాడిపోయింది, పిటపిటలాడిపోయింది. తొక్కిళ్ళు అంటే చాలదు; తిరనాళ్ళ అంటేకూడా తక్కువే! కుంభమేళా జరుగుతుందట; అది యింతకంటే ఎక్కువగా వుంటుందా అనిపించింది! అంత పొద్దున్నే ఎక్కడ దొరికాయా అన్ని పూలమాలలు? -అనిపించింది. లెక్కవెయ్యడానికి వీలైనకాని వేలసంఖ్యలో వుండి వుంటాయేమో! రైలు ఆగడమే తడవు; వెంకటరెడ్డిగారు బయటికి రావడమే ఆలస్యం. పూలమాలలు, కరతాళధ్వనులు, జయజయనినాదాలు కుంభవృష్టిగా వర్షించాయి. పాపం వెంకటరెడ్డి తట్టుకోలేకపోయారు; ఊపిరితిప్పుకోలేకపోయారు!

స్వాగతించడానికి వచ్చినవారెవరెవరు- అని లెక్కతేల్చిచెప్పడం సాధ్యం కాదు గనుక రానివారెవరో లెక్కవేసుకుందాం. జి. వ. శేషాణ్ణ మేగోర్ల, గునుపాటి రామచంద్రారెడ్డి ముఖ్యులు. ముఖ్య రాజకీయ తెన్నిపన్నా, ఎన్ని కీములాడుకున్నా మంత్రిత్వ హోదాలో వచ్చినవార్ని స్వాగతించడానికి జి. వ. శేషాణ్ణ రావడం సంప్రదాయం. మేగోర్ల దాన్ని పాటించలేదు. సువ్వారి వెంకటరత్నంనాయుడు కనిపించలేదు. శాసనసభ్యుల్లో దేగా రాంగోపాలరెడ్డి,

-కొరవ 7 వ పేజీలో


ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకువారి అద్వితీయమైన 'రీ ఇన్‌వెస్ట్‌మెంట్ పథకం' ద్వారా మీ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ పొందవచ్చును. డిపాజిట్టు కాలపరిమితినిబట్టి 10.34 నుండి 23.15 శాతందాకా వడ్డీ లభిస్తుంది.

మీకు ఐదేళ్ళ కుమార్తె వుంది, ఆమెకు 20 ఏళ్ళ వయస్సులో వివాహం చేయడానికి రు. 25,000 లు కావాలని మీరు అనుకుంటుంటే- వెంటనే ఐ. ఓ. బి. లో రు 6000 మాత్రం డిపాజిట్ చేయండి; 181 నెలల తర్వాత తమకులభించేమొత్తం- రు 26937

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

నెల్లూరు, రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు

సదవకాశము



పవర్ కెపాసిటర్ల

లోటుతీరినది

రైసుమిల్లులకు, ఆయిల్ మిల్లులకు, ఫ్యాక్టరీలకు

పవర్ కెపాసిటర్లు

జి. ఇ. సి., కిలోస్కర్, క్రాంప్టన్, ఓల్టాస్, ఉషా,

1 K.V.A.R. నుండి 25 K.V.A.R. వరకు

మావద్ద రెడీస్టాకులు వున్నవి

సరసమైన ధరలు మద్రాసుకు పోనక్కరలేదు

అడ్వాన్సుపై ఆర్డర్లు తీసుకొనబడును. కావలసినవారు త్వరపడండి.

సుందరరాజులు & కో.,

గాంధీనగర్ - నెల్లూరు.

Phone : 477

# గ్రామాధికార్లు కదిలారు– కోర్కెల ప్రదర్శనం చేశారు!

ఆందోళనలు, ప్రదర్శనల విషయంలో గ్రామాధికార్లు దారినపడినట్లే వున్నారు. సభలు, సమావేశాలు, ధర్నా సమ్మె వెన రింపులకే అలవాటుపడినవిరు, ప్రదర్శనాల స్థాయికి చేరుకున్నారు. అంటే ఒకమెట్టు పైకి ఎక్కారనే అనుకోవాలి. దేశమంతా ఏవర్గంవారు బట్టినా గందరగోళంగానిరచి ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తుంటే, మన దమ్మెతనం ఏమిటి అనే ప్రతిష్ఠా సమస్య వచ్చినట్లుంది; 'రిహార్సల్'కు పూను కున్నారు; విజయులయ్యారు!

7 తేది నెల్లూరులో గ్రామాధికార్ల ప్రద ర్శనం ఒకటి జరిగింది. నినాదాలు గినా దాలులేదు; వెయ్యిమంది గ్రామాధికార్లు తాలూకాఫీసునుండి బయలుదేరి, మౌనంగా కలెక్టరాఫీసుకు చేరి, తమకోర్కెల పట్టీనొక దాన్ని కలెక్టరు ఒబయ్యగారికి సమర్పిం చారు. ధర్నాలు, రాస్తారోకోలు గంభీరమైన ప్రదర్శనంకాబట్టి కాస్త చల్లనగానే తేసుకో బడినట్లుంది; కలెక్టరుగారు కొండాన దర్శన మివ్వలేదట. కార్యకర్తలు పోయి మీ దర్శ నార్థం పడిగాపులు కాస్తున్నాము ప్రభో అని ప్రాధేయపడితే, వరండాలోకి వచ్చి తొంగిచూడారట పాపం! అల్పసంతోషు లైన గ్రామాధికార్లు అమాత్రానికే ఆనంద పడిపోయారట! ఏ బ్రిటిష్ రాణో, ఏ అమె రికా ప్రెసిడెంటో బాల్కనీలోకి వచ్చి దర్శన మిచ్చి చేయివూపిపోవడం విన్నాముకాని; తమకాలకు పునాదివంటివారు, అతి విధే యులైన తమ అట్టడుగు సిబ్బంది దర్శ నాన్ని ఈవిధంగా మన్నించినస్తే, ఒక కలెక్టరు అంత 'రివర్స్యడు'గాదర్శనమీయడం ఆశ్చ ర్యాన్ని కలిగిస్తుంది! మాదికేళికి స్వయంగా హాజరుకాలేదు; ప్రదర్శనంలో పాల్గొన్న ఒక గ్రామాధికారి ఈ సంఘటనను అవ మానంగా భావించి ఘోష వెళ్ళబోసు

## జిల్లావార్తలు

కుంటుంటే వినడం సంభవించింది. అందరికీ అందుబాటైన, అతి సౌమ్యులైన శ్రీ ఒబయ్య అలా ఎందుకు అసంతృప్తి కల్గించారా అనిపించింది.

ఇది రాష్ట్రవ్యాపితమైన మహాజర్ల సమ ర్పణోద్యమంగా వున్నట్లుంది. ఒక అచ్చు విజ్ఞాపనపత్రాన్ని సంతకాలు చేసియిచ్చి నట్లున్నారు. తమిళనాడు ప్రభుత్వం యిస్తున్నమేరకైనా తమకు జీతాలివ్వాలని; ప్రయాణ భత్యాన్ని రోజుకు రూ 5 లకు పెంచాలని (అది ఆఫీసులో కైంకర్యం కాకుండా తమకు ముట్టేటట్టు చూడాలని కోర లేదు, పాపం!); అదనపు విధులకు అద నపు ప్రతిఫలం చెల్లించాలని; గ్రామపోలీస్ చట్టంలోను, భూసంస్కరణల చట్టంలోను గ్రామాధికార్లను శిక్షించే నిబంధనలు తొల గించాలని; గ్రామ లెక్కలను కాలాను గుణంగా సంక్షిప్తంచేయాలని, మొగలాయి సామ్రాజ్యంనుండివున్న జమాబంది పద్ధ తిని మార్చాలని, ఈ విషయాలలో తాము లోగడ నివేదించిన సూచ నలను అమలుపరచాలని; గ్రామో ద్యోగుల వుద్యోగ ప్రతిపత్తిని, పని వేళలను స్పష్టంగా నిర్వచించాలని; తాత్కాలికంగా నియమింపబడిన గ్రామో ద్యోగుల నియామకాలను క్రమబద్ధం చేయా లని; గ్రామోద్యోగులను వేధిస్తున్న అధికార్ల అక్రమ చర్యలను అరికట్టాలని; బందోబస్తు నిర్వహణను గ్రామాధికార్లకే అప్పగించాలని గ్రామోద్యోగులు తమ విజ్ఞాపన పత్రంలో విన్నవించారు

కలెక్టరుగారు తాను హైదరాబాదుకు పోబోతున్నాను కాబట్టి, గ్రామోద్యోగుల కోర్కెల సాఫల్యానికి సానుభూతితో కృషి చేయగలనని చెప్పారట.

నెల్లూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘం ఈ మధ్య చైతన్యవంతంగానే పనిచేస్తు న్నట్లుంది!

### పశువుల ఆస్పత్రుల దుర్గతి!

మందు మాకులకు వందలు వేలు, సిబ్బందిమీద లక్షలు ఖర్చుఅనేది మనప్రభుత్వాల అసమర్థపు విధానంగా వుంటు న్నది మనుషులఆస్పత్రులు తీసుకుంటే;రాజ ప్రాసాదాలవంటి భవనాలు, ఎం. ఎస్. లు, ఎం. డి. లు చదివి విదేశాలశిక్షణ గలిగిన

—తరువాయి 11 వ పేజీలో

## మాటకచేరి

### 'క్లియో'కు స్వాగతం

### చారిత్రకాధ్యయనంలోని శూన్యాన్ని పూరించాలి– పరిశోధకుల సమగ్రకృషికి ప్రతిబింబం కావాలి!

"చారిత్రక వికాససంధ్యల
మానవకథ వికాసమెట్టిది?
ఏదేశం ఏకాలంలో
సాధి దినదే పరమార్థం?"

—అని ప్రశ్నించి, చారిత్రక గవేషణను కొత్తబాటలో నడిపించి, కొత్త అర్థాలు భాష్యాలు కల్పించి, కొత్తప్రయోజనాలెన్న ర్నాలిని ఆశించే అభ్యుదయభావుకులైన పరిశోధకుడు, కావలి 'జవహర్ భారతి' ప్రిన్సిపాల్ శ్రీ మలిరెడ్డి పట్టాభిరామరెడ్డి చరిత్రరచనా దోరణును సమీక్షించే ఒక చిన్న పత్రికను ప్రారంభించారు: మూడ్నెల్లకొకసారి వచ్చే ఆపత్రికకు చరిత్ర దేవత 'క్లియో' పేరు పెట్టారు. ఆగస్టులో రావల్సిన మొదటిసంచిక వ్యాసవం అక్టోబరు మొదటివారంలో జరిగింది.

మూడు వ్యాసాలు, ఒక పుస్తకసమీ క్షతో పాటకపుటల పత్రికగా వెలువడిన 'క్లియో'ను చూస్తే 'గంగిగోవుపాలు' అనుకోవల్సిందే! పత్రిక ఆశయాల్ని కొట్టొచ్చినట్టుకన్పడే మాటలనిక్కడ ఉటం కిస్తాను– "...It will endeavour to fill the well-known gaps in modern Andhra History, and enable scholars to write the long over-due definitive history of the Andhra people"- ఈ లక్ష్యానికి పరిచయమాత్రంగావుంది మొదటిసంచిక.

మూడువ్యాసాలూ చారిత్రక పరిశోధ నకు సంబంధించిన మౌలిక రచనలే. చరిత్ర రచనా సమస్యలపై 'కర్నల్'రాసిన వ్యాసం కల్లూరుమిదలు కొనసాగింపుగా సాగిన పరిశోధనలపై ఒక సమీక్ష.

### గోపి

ఒక్కో కాలానికి చెందిన వ్యక్తుల, కులాల, వర్గాల, నాయకుల స్వభావాలను నిర్ణ యించే ఆయాదేశ సాంఘిక, ఆర్థిక పునా దులను పరిశోధించి చారిత్రక సత్యాలను అన్వేషించాలని అంటూ– "The object of the modern scholar should not be merely to summerise the contents of inscriptions and chronicles, but to interpret facts from the socialogical angle to reveal the several facets of political and social developments" అంటారు.

భారతదేశ చరిత్ర రచనపై 'మలిరెడ్డి' వ్యాసంకూడా ఒక గద్దదూపు సమీక్ష. 1817లో భారతదేశ చరిత్ర రాసిన మొట్ట మొదటి రచయిత జేమ్సుమిల్ మొదలు

—తరువాయి 11 వ పేజీలో



## సింహపురి శోభ!

నెల్లూరు లాడ్జిలలో పెద్దదేకాదు
ఆధునిక సౌకర్యాలలో
అధికృతకలది

# విజయశ్రీ

## లాడ్జ్

బృందావనం – నెల్లూరు
(ఫోన్: 1389)



నగరం మధ్యలో అన్నిప్రాంతాలకు చేరువలో వుండడమేకాదు; నగర రణగొణధ్వనులనుండి దూరంగా ప్రశాంత పరిసరాలలో వుండడం మాలాడ్జిప్రత్యేకత

మా ప్రత్యేకతలు మరికొన్ని

- ★ 41 గదులూ అటాచ్డ్ బాత్‌రూంలు కలవి
- ★ ఆహ్లాదకరమైన 3 ఏర్‌కండిషన్డ్ రూములు.
- ★ సకుటుంబముగా విడిదిచేయడానికి 2 ఫ్యామిలీగదులు
- ★ అన్నిరూములలో హంసతూలికాతల్పాలతో సరిపోగే ఫోం పరుపులు-24 గంటలూ కుళాయిలద్వారా వేడి, చన్నీళ్ల సరఫరా–పెద్దట్యాంకులలో ఐస్‌వాటర్ సప్లయ్
- ★ 27 రూములకు టెలిఫోన్ సౌకర్యం– అన్నిరూములకు చానల్ మ్యూజిక్
- ★ అన్నిటికీమించి సుశిక్షితులైన సిబ్బంది.

ప్రొప్రయిటరు: యరగాటిపల్లి కృష్ణారెడ్డి (వాలమేడు)

రూపకల్పన- నిర్మాణం: జె. వి. సోమయాజులు.
సివిల్ ఇంజనీరు (పొగతోట, నెల్లూరు)

# శ్రీనాథుడి కవిత్వం రీతిమార్గానుసారి

-డాక్టర్ యశోదారెడ్డి

'గోకులాష్టమికి పీర్లపండక్కు వున్న సంబంధం మాదిరిదేమైనా శ్రీనాథుడికి ఉస్మానియా యూనివర్సిటీకి వుందా?'- ఆ వేళ టౌన్‌హాల్లో శ్రీనాథజయంతిసభలో ఎవరికో ప్రేక్షక మహాశయునికి కల్గిన ధర్మసందేహమిది. వర్తమానసామాజికులు శ్రీనాథజయంతికి శ్రీకారం చుట్టి ఇప్పటికి పదేళ్ళయింది. ముందుగా గ్రామదేవతలకు మొక్కినట్టు, మొదటిమూడేళ్ళు స్థానిక కవిపండితులను సన్మానించారు. ఆతర్వాత

## నెల్లూరులో శ్రీనాథ జయంతి

నాలుగేళ్ళ సన్మానితుల్లో ముగ్గురు ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖీయులు. శ్రీనాథునిమీద సాధికారంగా ఉపన్యసించగల్గిన పండితులను తెలుగుదేశం గొడ్డుపోయినట్లు, మిగతా రెండు విశ్వవిద్యాలయాల్లో అర్హులేలేనట్టు ఒక్క ఉస్మానియానే ఎంచడంలో విశేషమేమైనా వుందా అని ఆ ప్రేక్షకుడి అనుమానం. ఈ అనుమానం నిరాధారమని ఈ విలేఖరి అభిప్రాయం. 'అట్నుంచి నరుక్కొస్తున్నారు' గనుక శ్రీనాథజయంతి సన్మానకర్తలు తెలుగుపండితుల్ని కూడా అట్నుంచి సన్మానించుకుంటూవస్తున్నట్టున్నారు. -అనుకుందాం.

సరే- ఇక అసలు విషయానికొద్దాం. 'హర్షవాణి' పత్రికా గ్రంథరచయిత్రి, ప్రస్తుతం కావలి స్థిరనివాసి శ్రీమతి వర్రా భాస్కరమ్మ అధ్యక్షతన జరిగిన శ్రీనాథ జయంతిలో ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ రీడర్ డాక్టర్ పాకాల యశోదా రెడ్డి ఉపన్యసించారు. నిరంతర సాహిత్య పిపాసి శ్రీ వై. వి. రెడ్డి తన దౌహిత్రి, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు పరిశోధకురాలు కుమారి సుమతి ద్వారా శ్రీమతి యశోదారెడ్డిని రెండువందలతో సత్కరించారు.

యశోదారెడ్డిగారి ఉపన్యాసం గురించి ఒకేఒక్కమాటలో చెప్పాలంటే-అది క్లాస్ రూం లెక్చర్‌గా వుండింది. భాషాడంబరం వుంది; అసాధారణ ధారాశుద్ధి వుంది. విన్నంతసేపూ విసుగుచెందనివ్వని వక్తృత్వనైపుణ్యముంది కాని, ఇంతకూ చెప్పిందేమిటి అంటే-హళ్ళికిహళ్ళి సున్నకు సున్న-అనిపిస్తుంది చివర.

శ్రీనాథుణ్ణి గురించి యశోదారెడ్డిగారి లాంటి పండితులు చెప్పవలసింది, మామూలు పాఠకులు విని నేర్చుకోవల్సింది చాలా చాలా వుంది. శృంగారనైషధం ఒక్కటే కాదు; హరవిలాసం మాత్రమే కాదు, పల్నాటివీరచరిత్ర వుంది, క్రీడాభిరామం వుంది (అవునో కాదోకూడా చెప్పవచ్చు కదా!) శివరాత్రి మహాత్మ్యంవుంది; భీమఖండంవుంది, కాశీఖండముంది. ఈ పదేళ్ల శ్రీనాథజయంతుల్లో ఒక్కొక్క ఉపన్యాసకుడు ఒక్కొక్క కావ్యానికే పరిమితమై సమగ్రంగా ప్రసంగించివుంటే ఇప్పటికి మనకు శ్రీనాథునిమీద ఒక సర్వాంకషవిమర్శక గ్రంథం వచ్చివుండేది. పోతే- చారిత్రకాంశాలు కోకొల్లలున్నాయి చర్చించదగినవి. అవన్నీ వదిలేసి చర్వితచర్వణంగా ఉపన్యసించడం వర్తమాన సమాజస్థాయికి తగినట్టులేదే అని సాహిత్యాభిమానులు ఆశాభంగం చెందే ప్రమాదముందికదా?

యశోదారెడ్డిగారు రెండేరెండు అంశాలను ప్రస్తావించారు. ఒకటి శ్రీనాథుడు రీతిమార్గానుయాయి; రెండు 'సూక్తివైచిత్రి' నిర్వహణం.

'శ్రీనాథుడు మహాభాష్యకారుడు; తెలుగువారికి ఆరాధనీయుడు. తెలుగుభాషకు సంస్కృతంతో సరితూగగల్గినట్టి గౌరవం సంపాదించి, ఆంధ్రభాషామోషను సంస్కృత సింహాసనంమీద అధిష్ఠింపజేసిన మహనీయుడు. సాహిత్యంలో ధ్వని సిద్ధాంతం, మార్గపద్ధతి వున్నాయి. శ్రీనాథుడు రీతిమార్గానుయాయియైన కవిత్వం నడిపినవాడు. నైషధంలో దమయంతితో హంస 'మధురాక్షరములైన నా పలుకులు...' అంటుంది. అదే శ్రీనాథుని శైలి. అర్థంకంటే అక్షరరమ్యతకు, రామణీయకతకు, సుభగత్వానికే ప్రాధాన్యమిచ్చాడు. భాషా సముద్రాన్నంతట్నీ మథించి అలవోకగా పదాలను ఏర్చి కూర్చుకుంటాడు. పరిష్కృతిని సహించవనియే ప్రౌఢి. అది శ్రీనాథుడిలో వుంది.

'ప్రబంధ పరమేశ్వరుని శైవసూక్తి వైచిత్రి' - అంటాడు శ్రీనాథుడు. సూక్తి అంటే సుభాషితం, మంచిమాట, నానుడి అనిఅర్థం. నన్నయ 'నానారుచిరార్థసూక్తినిధి'నని చెప్పుకొన్నాడు. నన్నయ భారతంలో నీతులు చెప్పాడుగనుక అది ఆయనకే చెల్లుతుంది. ప్రబంధపరమేశ్వరుడైన ఎర్రనను తీసుకొంటే, 'సూక్తివైచిత్రి'అన్న దానికి వీల్లేదు. ఐతే ఈపదం కేవలం అలంకార ప్రాయంగా వాడిందేనా? కాదేమోననిపిస్తుంది.

రాజశేఖరుడు కావ్యమీమాంసలో ఉక్తివిశేషాన్ని నిర్వచించాడు. స్వభావోక్తి, వక్రోక్తి, రసోక్తి-ఈ మూడిటి సంయోగం చేత కల్గే ఉక్తివిశేషమే 'సూక్తి.' ఇట్లాంటి విధానం ఎర్రనలో కానవస్తుంది గనుకనే శ్రీనాథుడు ఎర్రనను ప్రశంసించాడు. ఎర్రననుండి శ్రీనాథుడు చాలావిషయాలు నేర్చుకున్నాడు. ఎర్రన అనువదించేప్పుడు మూలగ్రంథమేగాక, ఇతరగ్రంథాలనుండి కూడా ఎన్నోవిశేషాలు గ్రహిస్తాడు. ఆ పద్ధతిని శ్రీనాథుడుకూడా అనుసరించాడు.

జాతివార్తాచమత్కృతి నిరసమని ఆలంకారికులు చెప్పొన్నారు. స్వభావాన్ని రసోచితం చేయడంతో జాతివార్తాచమత్కృతి సాధింపబడుతుంది. దానికి శ్రీనాథుడు గాంభీర్యం చేకూర్చాడు. 'హరవిలాసం'లో మాతృత్వానికి పరాకాష్ఠగా చెప్పిన పద్యం 'అరచేత పాలిండ్ల నణచుకొనుచు' ఇందుకొక ఉదాహరణ.

పదప్రయోగ ధారాశుద్ధి శ్రీనాథుడిలో వున్నట్టు 'నరసభూపాలీయం' ప్రకాశించింది......"

ఇట్లాసాగింది యశోదారెడ్డి ఉపన్యాసం. దీన్ని క్లాస్‌రూం లెక్చరన్నానుగాని, అట్లా అనడానికి వీల్లేదేమో! ఎందువల్లనంటే అక్కడైతే సరిగ్గా ఒక్కగంటసేపు చెప్పాలి; ఇక్కడ 40 నిముషాలకే ఉపన్యాసం ముగించింది యశోదమ్మ.

---

## బాపూ! నీవెప్పుడు పుట్టావ్

కె. నారాయణరెడ్డి ఎం. ఏ.

బాపూ! నీవెప్పుడు పుట్టావ్?
మంచీ మమత మాసినరోజా?
సత్యం సేవ నశించినరోజా?
త్యాగం కరుణ కూలిన రోజా?

పెద్దల పదముల నలిగిన శిశువులు
అర్తుల దీనుల వేదన బ్రతుకులు
పీడితజనుల పీనుగ చావులు
నిరాశముసిరే నీరస ప్రజలు
మరొాసేసిన దొరలు దానవులు
స్వార్థంగించిన స్వామిద్రోహులు
దౌష్ట్యంపండిన పాలక పాపులు
దేశసేవలంటి దురాత్ములంతా
పసుపుల మరచి మసలేరోజా?
బాపూ! నీవెప్పుడు పుట్టావ్?

గాంధీపేరున భ్రాంతివిషములు
ఒడిలో గుడిలో విరుభావనలు
కళాశాలలో కత్తుల వ్యాపారములు
రక్షణమాటున రక్షకభటులు
లంచం కుడిలో కదలే వైద్యం
అనాథ బ్రతుకుల అతుకుల జనాలు
కూటికి నోచక ఆత్మహత్యలు
రోదిత బాధిత రోగపురాణులు
మానవతుల శీలాలకు గోతులు
మోహపు దాహపు నీచపు కసుకులు
ప్రజలను మరచిన పదవులనేతలు
అక్టోబర్ రెండు నీవు పుట్టావంటారు
బాపూ! నీవెప్పుడు పుట్టావ్?


*The Most Sentasional Offer of 1974*

GWALIOR

20% DISCOUNT
ON SELECTED
SUITINGS
&
SHIRTINGS
At



BE THE BEST-DRESSED MAN OF THE YEAR!


**Terenesho**
TRUNK ROAD - NELLORE

# UNIDECOR Products

66, Peters Road, Thousand Lights, MADRAS-6


Rama Rao Street, VIJAYAWADA.3.

TRUNK ROAD, (Besides Simla Hotel) NELLORE-3.



Beautify your Homes With


## UNIDECOR Flower Pots






Economise Your Wall construction

## with UNIDECOR Hollow Blocks





Make your Homes
&
Cinema Halls

Interior and Exterior
Sound Proof, Heat Proof
and Decorative
WITH

## UNIDECOR

Vermiculite
acoustic
Wall Tile
&
UNIDECOR
Decorative wall plaster


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.